# అధ్యాయము 4

# పాపపరిహారార్థ బలులు

లేవీయకాండములో యెహోవా చేత నియమించబడిన నాలుగవ బలి ఏమనగా “పాపపరిహారార్థబలి” ఇది మొదట 4:3లో ప్రస్తావించబడెను. “పాపపరిహారార్థబలి” సాధారణంగా అంగీకరించబడిన חַטָּאת (చట్టాత్)[1] అను హెబ్రీ పదము యొక్క అనువాదముగా ఉన్ననూ, వ్యాఖ్యానకర్తలు తరచు దీనిని “శుద్ధీకరణ అర్పణగా” సూచిస్తారు.[2] శుద్ధీకరణ బలి అను అనువాదమును కొంతమంది ఎందుకు అంగీకరిస్తారంటే లేవీయకాండములో ఉపయోగించిన హెబ్రీ పదము నైతిక పాపములకు సంబంధించి మాత్రమే ఉపయోగించక (చేసిన పాపములు లేక చేయకుండా ఊరకున్న పాపములు) ఆచారపరమైన అపవిత్రతకు సంబంధించి కూడా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు, 12:6-8లో, ప్రసవమునకు సంబంధించిన “మలినమును” శుద్ధీకరించుకొనుట కొరకు “పాపపరిహారార్థబలి” సూచించబడెను. “శుద్ధీకరణ” అను పదము నైతిక పాపములను నుండి కడుగుకొనుటను మరియు ఆచారపరమైన మలినమును కడుగుకొనుటకు అన్వయించబడెను.[3]

అంశము సూత్రప్రాయమైన నిబంధనతో 4:1లో ప్రారంభించబడెను “మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను, . . .” ఇలాంటి పదములే 1:1లో, యెహోవా దహనబలిని గూర్చి, ధాన్యనైవేద్యబలి గూర్చి, మరియు సమాధాన బలిని గూర్చి నియమాలు ఇవ్వకమునుపు ఉపయోగించబడెను. 4:1లో ఉన్న పదాలే మరల 5:14లో అపరాదపరిహారార్థబలిని గూర్చిన హెచ్చరికల ముందు ఉపయోగించబడెను. 4:1లోని సూత్రము యొక్క ఉపయోగము, క్రొత్త అంశము యొక్క ఆరంభమును సూచిస్తుంది.[4] 1:1-3:17లో చర్చించబడిన స్వేచ్ఛార్పణలు (దహన, ధాన్యనైవేద్యము మరియు సమాధాన బలులు) పాపమునకు తప్పనిసరిగా అర్పించవలసిన అర్పణలకు (4:1-5:13) మరియు అపరాధపరిహారార్థ బలులకు (5:14-6:7) భిన్నంగా ఉన్నాయి అను భావనను కలిగిస్తుంది. అపరాద నేరముతో ఉన్నటువంటి ఇశ్రాయేలీయుడు పాపపరిహారార్థబలి మరియు అపరాధపరిహారార్థబలి అర్పించక యుండినయెడల ఖడించబడెను.

## పాపము, అర్పణలు, మరియు ప్రాయశ్చిత్తము

ధర్మశాస్త్రము పాపములను (పాప పరిహారార్థబలి మరియు అపరాధ పరిహారార్థ బలి) తొలగించుటకు రూపించబడిన రెండు రకములైన బలులను కలిగివుండుననే వాస్తవము తికమకగా ఉంటంది. ఇంకా, “ప్రాయశ్చిత్తము” అనేది ఇతర బలి చేత (దహన

బలి) వాగ్దానము చేయబడినది, మరియు ఇంకా మరియొక రకమైన అర్పణ (సమాధాన బలి) అనేది దేవునితో సమాధానమును పెంచుకొనుటకు అని చెప్పబడినది. ఈ బలులు ఒకదానికొకటి ఎలా సంబంధించును అలాగే పాపముల క్షమాపణ కొరకు ఎలా పనిచేస్తాయి?

ఆ ప్రశ్నకు అనేక విధములుగా సమాధానమివ్వవచ్చు. అర్పించే వాని క్షమాపణ యొక్క కోరికకు ఈ వివిధ బలులు ఎలా సంబంధించును అనేదాని కొరకు ఈ క్రిందిది అర్థము చేసికొనుటకు సూచించబడిన ఒక విధానము:

సమాధాన బలి: ఆరాధించువానిపై[5] దేవుడు కటాక్షము చూపుటకు ఒక అభ్యర్ధన.
దహన బలి: సాధారణముగా క్షమాపణ కొరకు ఒక అభ్యర్ధన.[6]
పాప పరిహారార్థ బలి: ఒక ప్రత్యేకమైన పాపము యొక్క క్షమాపణ కొరకు ఒక అభ్యర్ధన.
అపరాధ పరిహారార్థ బలి: ఒక ప్రత్యేక రకమైన పాపము యొక్క క్షమాపణ కొరకు ఒక అభ్యర్ధన.

క్రైస్తవులు ఈ రోజు ప్రార్థించే ప్రార్థనల రకాలకు మరియు ఈ వివిధ బలులకు మధ్య సారూప్యతలు చేయవచ్చు. మనము దేవునిని పరలోకము నుండి క్రిందికి చూచి మనలను దీవించమని అడుగుతాము, అది ఇశ్రాయేలీయులు సమాధాన బలిలో జరగాలని కోరుకొనే దానికి సారూప్యముగా ఉంటుంది. మనము, “తండ్రీ, మా పాపములను బట్టి మమ్ములను క్షమించుము” అని అడిగినప్పుడు, ఇశ్రాయేలీయుడు ఒక దహన బలి అర్పించినప్పుడు క్షమాపణ కొరకు చేసిన అభ్యర్ధనకు సారూప్యముగా ఉంటుంది. కొన్నిసార్లు, ప్రత్యేక పాపములను బట్టి అపరాధులుగా మనలను గుర్తిస్తాము; మరియు దానిని మనము అర్థముచేసికొని, ఒకవేళ మనకు క్షమాపణ అవసరమైతే, మనము ఆ పాపములను ఒప్పుకొని వాటి కొరకు నష్టపరిహారము చేయాలి. అలా చేయడం ఒక పాప పరిహారార్థ బలి లేక ఒక అపరాధ పరిహారార్థ బలితో పోల్చవచ్చు.

లేవీయకాండము 4వ అధ్యాయము ఈ వ్యత్యాసములను స్పష్టముగా చూపదు. బదులుగా, ఈ వాక్యభాగము నాలుగు రకముల పాపులను నిర్వచిస్తుంది మరియు వారు క్షమాపణను పొందుటకు ఏమి అర్పించవలసియున్నదో వర్ణిస్తుంది.

## పాప పరిహారార్థ బలిని గూర్చి ధర్మశాస్త్రము యొక్క ఆధారము (4:1, 2)

**1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 - నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - యెహోవా ఆజ్ఞ లన్నిటిలో దేనివిషయమైనను ఎవరైన పొరబాటున చేయరాని కార్యములు చేసి పాపియైనయెడల, ఎట్లనగా.**

ఈ రెండు వచనములు పాప పరిహారార్థ బలిని గూర్చి దేవుని యొక్క ఆజ్ఞలకు ఒక పరిచయమును అందజేస్తాయి.

**వచనములు 1, 2.** ఆయన ప్రజల నుండి ఆయన కోరిన బలులను గూర్చి దేవుని నిరంతర ప్రత్యక్షత బైబిలు పాఠకుడు ముందుగా ఎదుర్కొనిన మాటలతో ముందుమాటగా చేయబడినది: **మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను . . .** (నిర్గమ. 13:1; 25:1; 40:1 చూడుము). అదే విధమైన పరిచయం లేవీయకాండము మరియు సంఖ్యాకాండము అంతయు ఉపయోగించబడినది. ఈ పదములు పాఠకులకు "యెహోవా" శాసనమునకు కర్తయని మరియు "మోషే" ఆయన నోటిబూర అని తెలుపుతాయి.

పాపముల యొక్క రెండు లక్షణాలను దేనికైతే ఈ బలులు ఒక పరిహారముగా ఉండెనో దానిని దేవుడు వర్ణించాడు. *మొదటిది, అవి పొరపాటున చేసిన పాపములు.* యెహోవా, **ఎవరైన పొరబాటున చేయరాని కార్యములు చేసి పాపియైన యెడల . . .** అని చెప్పారు. చాలా అనువాదాలు "పొరబాటున," ఇతర తర్జుమాలు "అవివేకము ద్వారా" (KJV), "అజాగ్రత్త వలన" (REB; NAB; NJB), మరియు "అనుకోకుండా" (NCV) అని కలిగియున్నవి. పొరబాటున చేసిన ఒక పాపము అవివేకము యొక్క ఒక పాపము లేక బలహీనత; అది ముందుగా ఆలోచించకుండ, లేక ప్రణాళిక లేకుండ, ఆ క్షణములోనే చేయబడినట్లు ఉంటుంది. "తెలియకుండ" (RSV) అనేది, Clyde M. Woods ప్రకారం, "పొరపాటున" అని సూచించవచ్చు; అలాంటి అతిక్రమాలు "కేవలం అవివేకము యొక్క పాపములే కాకుండ, సాధారణముగా అజాగ్రత్త, పర్యవేక్షణ, లేక ఇతర మానవ బలహీనతల యొక్క పాపములు కూడ." ఆయన అలాగే, "ఆ విభాగము సంఖ్యా. 15:27-31లో 'ఉన్నతమైన వారితో' పాపము చేయుట, అనగా, యెహోవాకు బహిరంగ ధిక్కరణగా ప్రవర్తించుట, నారియు వ్యతిరేకముగ తిరుగుబాటు చేయుటతో విభేదించినది."[7] Roy Gane అజాగ్రత్త వలన జరిగిన పాపము గూర్చి, "ఆ అతిక్రమణ ప్రమాదవశాత్తు అయివుండవచ్చు లేక క్రియల రూపములో అతడు లేక ఆమె చేస్తున్నది ఉద్దేశపూర్వకముగా అని తెలిసిన గాని అది తప్పని తెలిసికొనరు" అని చెప్పాడు.[8] పాప పరిహారార్థ బలి, అప్పుడు, "తెలియకుండ చేసినవి, చేయాలనుకోకుండ చేసినవి మరియు బహుశా ఆ సమయానికి దానిని తెలియకుండ చేసిన" ప్రత్యేక పాపముల కొరకు ఉద్దేశించబడినది (లేవీ. 4:2; 5:15)."[9]

ముందు యోచన అవసరమైన పాపములు (అబద్ధమాడుట మరియు దొంగిలించుట వంటివి) ఇంకను "పొరబాటున" చేసిన పాపములు లేక "తప్పిదములో" చేసిన పాపములు క్రిందికి వచ్చి క్షమించబడగలవు.[10] అలాంటి పాపములు మరియు బలి అందుబాటులో లేని వాటి కొరకు మధ్య వ్యత్యాసము బహుశా ఆ పాపి యొక్క వైఖరి. ఒకరు దొంగతనము గూర్చి ఆలోచించి మరియు అప్పుడు ఏదైనా దొంగిలిస్తే అది కేవలము బలహీనత, కాని దేవుని చిత్తము తెలిసిన వారు ధిక్కారముగా, దాని కారణముగా, "దేవుడు చెప్పిన దానిని నేను లెక్కచేయను; నేను చేయాలనుకొన్నది నేను చేస్తాను" అని చెప్పితే ఉద్దేశపూర్వకముగా పాపము చేయుట.

సంఖ్యాకాండము 15:27-31 ప్రకారము, ఒకవేళ ఎవరైన పొరబాటున పాపము చేసిన యెడల, "ధిక్కారముగా," లేక "సాహసించి చేసిన యెడల" (RSV), అతనికి ఏ విధమైన పాప పరిహారార్థ బలి అందుబాటులో ఉండదు. ఇష్టపూర్వకముగా చేసిన పాప ప్రక్షాళనకు ఏ అర్పణ సరిపడదు. అంతేకాకుండ, అతడు "జనులలో నుండకుండ

కొట్టివేయబడును." దేవునికి బహిరంగముగా వ్యతిరేకముగ చేసిన పాపములకు ఏ బలి చేయబడదు.[11] ఈ ప్రకరణ మారుమనస్సు యొక్క ప్రశ్నను సంబోధించదు.

*రెండవది, ఒక పాప పరిహారార్ధ బలి పరిహారము చేయగల పాపములు దేవుని ధర్మ శాస్త్రము యొక్క ధిక్కరణ కలిగియుంటుంది.* **యెహోవా మాటను అలక్ష్యము చేసి ఆజ్ఞను మీరినవాడు** పాపము చేయును. మూల పదము "పాపము" (*חָטָא*, *చాట*) అనువదించబడిన దానియొక్క సాధారణ అర్ధము "గుర్తింపును కోల్పోవుట."[12] ఎవరి గుర్తింపు? దేవునిది! ఈ అధ్యాయము యొక్క పరిచయము దేవుని యొక్క ధర్మశాస్త్రమును పాటించుటలో విఫలమై, పాపము చేసినవారు దేవుడు నియమించిన "గురిని" తప్పిపోతున్నారు అని చక్కగా స్పష్టము చేస్తుంది.

## అభిషిక్తుడైన యాజకుని కొరకు పాపపరిహారార్ధ బలి: ఒక కోడెదూడ (4:3-12)

**3 - ప్రజలు అపరాధులగునట్లు అభిషిక్తుడైన యాజకుడు పాపము చేసిన యెడల, తాను చేసిన పాపమునకై నిర్దోషమైన కోడెదూడను యెహోవాకు పాపపరిహారార్ధబలిగా అర్పింపవలెను. 4అతడు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు యెహోవా సన్నిధిని ఆ కోడెను తీసికొనివచ్చి కోడె తలమీద చెయ్యి ఉంచి యెహోవా సన్నిధిని కోడెను వధింపవలెను. 5అభిషిక్తుడైన యాజకుడు ఆ కోడెదూడ రక్తములో కొంచెము తీసి ప్రత్యక్షపు గుడారమునకు దానిని తేవలెను. 6ఆ యాజకుడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి పరిశుద్ధ మందిరము యొక్క అడ్డ తెర యెదుట ఆ రక్తములో కొంచెము ఏడు మారులు యెహోవా సన్నిధిని ప్రోక్షింపవలెను. 7అప్పుడు యాజకుడు ప్రత్యక్షపు గుడారములో యెహోవా సన్నిధినున్న సుగంధ ద్రవ్యముల ధూపవేదిక కొమ్ములమీద ఆ రక్తములో కొంచెము చమిరి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దనున్న దహన బలిపీఠము అడుగున ఆ కోడె యొక్క రక్తశేషమంతయు పోయవలెను. 8మరియు అతడు పాపపరిహారార్ధబలిరూపమైన ఆ కోడె క్రొవ్వు అంతయు దానినుండి తీయవలెను. ఆంత్రములలోని క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వంతటిని 9మూత్ర గ్రంథులను వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వును మూత్ర గ్రంథుల పైనున్న కాలేజముమీది వపను 10సమాధాన బలియగు ఎద్దునుండి తీసినట్లు దీనినుండి తీయవలెను. యాజకుడు దహనబలిపీఠముమీద వాటిని ధూపము వేయవలెను. 11ఆ కోడెయొక్క శేషమంతయు, అనగా దాని చర్మము దాని మాంసమంతయు, దాని తల దాని కాళ్లు దాని ఆంత్రములు దాని పేడ 12పాళెము వెలుపల, బూడిదెను పారపోయు పవిత్ర స్థలమునకు తీసికొనిపోయి అగ్నిలో కట్టెలమీద కాల్చివేయవలెను. బూడిదె పారపోయు చోట దానిని కాల్చివేయవలెను.**

అంశమును పరిచయము చేసిన తర్వాత, తొలి నాలుగు రకాలైన పాపులకు, వారు పాపము చసినప్పుడు ఏ విధముగా క్షమించబడుదురు అను సూచనలను యెహోవా మోషేకు బయలుపరచారు.

**వచనము 3.** మొదటి విభాగములో చెప్పబడిన పాపి **అభిషిక్తుడైన యాజకుడు**, లేక ప్రధాన యాజకుడు. అతడు **ఒక పాపపరిహారార్థబలి** అర్పించవలసిన పాపము **ప్రజలు అపరాధులగునట్లు** చేసినది. ప్రధాన యాజకుని యొక్క క్రియలు తీవ్రముగా ప్రాముఖ్యమైనవి. ఒకవేళ అతడు అతని పనిని దేవుని యొక్క సూచనల ప్రకారం చేస్తే, ఆ దేశమంతయు లబ్ధి పొందుతుంది: అందరు దీవించబడుదురు, అందరు క్షమించబడుదురు. మరోవైపు, ఒకవేళ, అతడు ఏ విధముగా పాపము చేసిన, సమాజముపై అతడు ఆ పాపమును శిక్షను తెస్తాడు.

అతని పాపము కొరకు, అభిషిక్తుడైన యాజకుడు ఒక **కోడెదూడ** - అవసరమైన పెద్దదైన అత్యంత ఖరీదైన బలి అర్పించాలి. అది **నిర్దోషముగా** ఉండాలి.

**వచనములు 4-10.** కోడెదూడ అర్పణ క్రమములో చాలావరకు ఒక దహన బలికి అవసరమైన వాటికి సారూప్యముగా ఉన్నాయి.[13] మొదట, ఆక్షేపించబడిన యాజకుడు **ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు**, అనగా పర్ణశాలకు, ఆ కోడెను తీసికొనిరావాలి. రెండవది, **అతడు కోడె తలమీద చెయ్యి** ఉంచాలి. మూడవది, అతడు **కోడెను వధించాలి** (4:4). నాలుగవది, అతడు విశదీకరించబడిన అనేక ఆచారాలలో ప్రాయశ్చిత్తము చేయుటకు కోడె యొక్క రక్తమును వాడాలి. అతడు **పరిశుద్ధ మందిరము యొక్క అడ్డ తెర యెదుట** అనగా, పర్ణశాల యొక్క పరిశుద్ధ స్థలము లోపల **. . . ఆ రక్తములో కొంచెము ఏడు మారులు ప్రోక్షింపవలెను** (4:5, 6). అలాగే, అతడు **సుగంధ ద్రవ్యముల ధూపవేదిక కొమ్ములమీద ఆ రక్తములో కొంచెము పోయవలెను**, అది అతి పరిశుద్ధ స్థలము లోపల ప్రవేశము యొక్క ముందునున్న పరిశుద్ధ స్థలములో నిలచియున్నది (4:7). అప్పుడు అతడు రక్తశేషమంతయు పర్ణశాల ముందునున్న, **దహన బలిపీఠము అడుగున పోయవలెను** (4:7). ఐదవది, "సమాధాన బలి అర్పణ"కు సంబంధించిన విషయము (3:14-16) చూడుము - గాని దహనబలి అర్పణ కాదు, అతడు కేవలం కోడె యొక్క **క్రొవ్విన** భాగములను **దహన బలిపీఠము మీద** ధూపము వేయవలెనని సూచించబడ్డాడు (4:8-10).

**వచనములు 11, 12.** ఈ క్రమములో ఆరవ మెట్టు లేవీయకాండములో ముందుగా బయలుపరచబడిన దేనికన్నా భిన్నముగా నున్నది. అర్పింపబడిన జంతువు యొక్క క్రొవ్వు బలిపీఠముమీద ధూపము వేయబడుచుండగా వధింపబడిన కోడెయొక్క **శేషమంతయు - దాని చర్మము దాని మాంసమంతయు, దాని తల దాని కాళ్లు దాని ఆంత్రములు దాని పేడ పాళెము వెలుపల పవిత్ర . . . స్థలమునకు తీసికొనిపోయి** కాల్చివేయవలెను. కోడెదూడ యొక్క శేషములు కాల్చివేయబడు స్థలము **బూడిదెను పారపోయు** స్థలముగా పిలవబడుతుంది.

దానియొక్క సాధ్యమైన ఆచార ప్రాముఖ్యతతో పాటుగా, అర్పింపబడిన కోడె శేషముల యొక్క దహనము యాజకుని యొక్క పాపముల కొరకు అర్పించబడిన బలులను వారి సంఖ్యలో ఒకరు తినుటకు అనుమతించు తప్పుడు క్రియల నుండి యాజకులు లాభము పొందకుండునట్లు నిశ్చయించినది. వారు ఇతర పాపపరిహారార్థ బలుల యొక్క మాంసమును భుజించుటకు అనుమతింపబడ్డారు (6:24-30; 10:17), గాని ఈ పాపపరిహారార్థ బలి యొక్క ఏ మాంసమునైనను వారు తినుటకు అనుమతింపబడలేదు.

ఒక యాజకుడు తన యొక్క పాపము కొరకు అర్పించిన బలిని సూచిస్తూ వాడబడిన ప్రక్రియ ఆ యాజకుడు, అతడు తన చేతిని ఆ కోడెదూడ యొక్క తలపై యుంచినప్పుడు, తననుతాను ఆ కోడె వలె పరిగణించి మరియు, ఒక భావనలో, అతని పాపమును ఆ కోడెకు బదిలీ చేయునట్లు ప్రతీకాత్మకంగా సూచిస్తుంది. జంతువు వధింపబడినప్పుడు, పాపికి తగిన మరణమును కోడెదూడ మరణించినది.[14] పరిశుద్ధ మందిరములో మరియు దగ్గర ప్రోక్షింపబడిన రక్తము యాజకుని యొక్క పాపమునకు ఒక ప్రాయశ్చిత్తము వలె జంతువు యొక్క అర్పణ అంగీకరించుటకు దేవునికి ఒక విజ్ఞప్తి వలె పనిచేస్తుంది. జంతువు యొక్క శేషము పాళెము వెలుపల కాల్చివేయుట ఆ పాపము ప్రముఖము చేయుటకు ఒక మార్గములా ఉంటుంది, అది ఆ జంతువు యొక్క రక్తము (లేక మరణము) చేత ప్రాయశ్చిత్తము చేయబడి, ఇప్పుడు పాళెము నుండి తొలగించబడి మరియు నిర్మూలము చేయబడుతుంది, తద్వారా ఒక అభిషిక్తుడైన యాజకుని యొక్క పాప పరిణామాలు సమాజము ఇక ఎన్నడు అనుభవించనవసరం లేదు.[15]

## సమాజము కొరకు పాపపరిహారార్థ బలి: ఒక కోడెదూడ (4:13-21)

**[13]ఇశ్రాయేలీయుల సమాజమంతయు పొరబాటున ఏ తప్పిదముచేసి, యెహోవా ఆజ్ఞలన్నిటిలో దేనినైనను మీరి చేయరానిపని చేసి అపరాధులైనయెడల [14]వారు ఆ యాజ్ఞకు విరోధముగా చేసిన ఆ పాపము తమకు తెలియబడునప్పుడు, సంఘము పాపపరిహారార్థబలిగా ఒక కోడెదూడను అర్పించి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు దానిని తీసికొని రావలెను. [15]సమాజముయొక్క పెద్దలు యెహోవా సన్నిధిని ఆ కోడెమీద తమ చేతులుంచిన తరువాత యెహోవా సన్నిధిని ఆ కోడెదూడను వధింపవలెను. [16]అభిషిక్తుడైన యాజకుడు ఆ కోడె యొక్క రక్తములో కొంచెము ప్రత్యక్షపు గుడారములోనికి తీసికొనిరావలెను. [17]ఆ యాజకుడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి అడ్డతెర వైపున యెహోవా సన్నిధిని ఏడుమారులు దాని ప్రోక్షించవలెను. [18]మరియు అతడు దాని రక్తములో కొంచెము ప్రత్యక్షపు గుడారములో యెహోవా సన్నిధినున్న బలిపీఠపు కొమ్ములమీద చమిరి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దనున్న దహన బలిపీఠము అడుగున ఆ రక్తశేషమంతయు పోయవలెను. [19]మరియు అతడు దాని క్రొవ్వు అంతయు తీసి బలిపీఠము మీద దహింపవలెను. [20]అతడు పాపపరిహారార్థబలియగు కోడెను చేసినట్లు దీనిని చేయవలెను; అట్లే దీని చేయవలెను. యాజకుడు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వారికి క్షమాపణ కలుగును. [21]ఆ కోడెను పాళెము వెలుపలికి మోసికొనిపోయి ఆ మొదటి కోడెను కాల్చినట్లు కాల్చవలెను. ఇది సంఘమునకు పాపపరిహారార్థబలి.**

ఈ అధ్యాయములో పరిగణించిన మరియొక పాపుల యొక్క విభాగము ఒక సమూహము: "మొత్తము సమాజము."

**వచనములు 13, 14.** బలి అర్పించవలసిన పాపముల కొరకు చేయవలసినవి దానిలో ఒకటి (1) **ఇశ్రాయేలీయుల సమాజమంతయు** చేరి యుండడం, (2) యెహోవా

నిషేధించిన దానిని చేయుట చేత దేవుని యొక్క ధర్మశాస్త్రమును మీరిన సమాజము చేరియుండడం, మరియు (3) సమాజము ("సమాజము యొక్క కళ్ల నుండి దాయబడిన") యొక్క దృష్టిని తప్పించుకొనిన ఒక పాపము. సమాజము యొక్క పాపము **తెలియబడునప్పుడు**, బలి అవసరము. అలాంటి ఒక పాపము ఎలా తెలియబడునను దానిని గూర్చి ఏమియు చెప్పబడలేదు; బహుశ పాఠకుడు దేవుడు ఆ ప్రజలు వారు పాపము చేసెనని తెలిసికొనునట్లు చేయుటకు ఒక ప్రవక్తను పంపెనని ఊహించుకొనవచ్చు.

**వచనములు 14-21.** ఒకసారి ఈ పాపము తెలియపరచ బడినప్పుడు, అభిషిక్తుడైన యాజకుడు పాపము తొలగించుటకు ఏదైతే చేసెనో అదే ప్రక్రియ సమాజము అనుసరించ వలసిన అవసరమున్నది. **ఒక కోడెదూడ** ప్రత్యక్షపు గుడారము నొద్దకు తీసికొని రాబడవలెను (4:14). ఆ ప్రజల పెద్దలు **ఆ కోడెమీద తమ చేతులు** ఉంచాలి, మరియు అది వధింపబడాలి (4:15). దాని **రక్తము అడ్డతెర వైపు** పరిశుద్ధ స్థలములో (4:16, 17), ధూప **బలిపీఠము కొమ్ములమీద**, మరియు **దహన బలిపీఠము అడుగున** పోయబడాలి (4:18). దాని **క్రొవ్వు** భాగములు బలిపీఠము మీద దహించవలెను (4:19); మరియు మిగిలినది **పాళెము** వెలుపల కాల్చవలెను (4:20, 21).[16]

ఈ పాపపరిహారార్థబలి దేవుడు ఇశ్రాయేలును ఒక మొత్తముగా వ్యవహరించెనని ఉదహరిస్తుంది. అయినా, పాత నిబంధనలో వ్యక్తులు ప్రత్యేకము; కాని ఇశ్రాయేలీయులతో దేవుని నిబంధన సాధారణముగా దేశముతో చేయబడిన ఒక నిబంధన. ఒకవేళ ఆ దేశము మొత్తముగా లోబడితే, అప్పుడు దేవుడు ఆ ప్రజలను దీవించాడు; ఒకవేళ ఆ దేశము ఒక మొత్తముగా లోబడకపోతే, అప్పుడు దేవుడు వారిని శపించాడు. కొన్నిసార్లు దేశము ఒక మొత్తముగా అవిధేయముగా మరియు చెడుగా చిత్రీకరించబడవచ్చు, అయినా ఆ దేశము లోపల నీతిమంతులైన వ్యక్తులు ఉండవచ్చు. ఒక మొత్తముగా సమాజము కొరకు ఒక పాపపరిహారార్థ బలికి అవసరమైనది సమాజములో ప్రతి వ్యక్తి, నీతిమంతులు కూడ, పాపము చేసిన గుంపుతో బలి అర్పించుటకు చేరుట అవసరము అని బోధిస్తుంది.

## ఒక అధికారి కొరకు పాపపరిహారార్థబలి: ఒక మగ మేకపిల్ల (4:22-26)

**22అధికారి పొరబాటున పాపముచేసి తన దేవుడైన యెహోవా ఆజ్ఞలన్నిటిలో దేనినైనను మీరి చేయరాని పనులు చేసి అపరాధియైనయెడల 23అతడు ఏ పాపము చేసి పాపియాయెనో అది తనకు తెలియబడినయెడల, అతడు నిర్దోషమైన మగమేకపిల్లను అర్పణముగా తీసికొని వచ్చి 24ఆ మేకపిల్ల తలమీద చెయ్యి ఉంచి, దహనబలి పశువును వధించు చోట యెహోవా సన్నిధిని దానిని వధింపవలెను. ఇది పాపపరిహారార్థబలి. 25యాజకుడు పాపపరిహారార్థబలి పశురక్తములో కొంచెము తన వ్రేలితో తీసి, దహనబలిపీఠము అడుగున పోయవలెను. 26సమాధాన బలి పశువుయొక్క క్రొవ్వువలె దీని క్రొవ్వంతయు బలిపీఠముమీద దహింపవలెను. అట్లు యాజకుడు అతని పాప విషయములో అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.**

తరువాత ఒక పాపపరిహారార్థబలి అవసరమైన పాపుల విభాగము ప్రజల యొక్క అధికారులను కలిగియున్నది.

**వచనములు 22, 23.** ప్రజల యొక్క **ఒక అధికారి** క్షమాపణ కోరుటకు అవసరమైనది మరల ఆ అధికారి మొదటిగా పొరబాటున దేవుని ధర్మశాస్త్రమును ఉల్లంఘించుటను కలిగియుంటుంది. అతడు పాపము చేసెనని తెలిసికొనినప్పుడు - అతని **పాపము తెలియబడినయెడల** - అప్పుడు ఆ అధికారి **ఒక మేకపిల్లను** ఒక పాపపరిహారార్థబలిగా తీసికొనిరావచ్చు. ఆజ్ఞాపించబడిన అర్పణలు పాపము యొక్క ప్రభావంతో ఒక సహసంబంధము కలదని సూచిస్తూ, ఒక మేకపిల్ల ఒక కోడెదూడ కన్నా తక్కువ ఖరీదైనది. ఒక వ్యక్తి (లేక సమూహము) యెంత ప్రాముఖ్యమో, అతని (లేక వారి) పాపము అంత ప్రముఖము - మరియు, అందువలన, పాపము క్షమించబడుటకు అవసరమైన బలి మరింత గొప్పది.[17]

**వచనములు 24-26.** క్షమాపణ అవసరమైన ఒక అధికారి చేత అనుసరింపబడు ఆచారము, ముందుగా వర్ణించబడిన వాటి వలె ఉన్నా, ఖచ్చితముగా అదే విధముగా ఉండదు. పూర్వ సందర్భాలలో వలె, పాపపరిహారార్థబలి (ఒక కోడెదూడ కాకుండ, ఒక **మేకపిల్ల**) ప్రత్యక్షపు గుడారము యొక్క సమీపమునకు తేబడవలెను, అక్కడ పాపి **అతని చెయ్యి** పశువు యొక్క **తలమీద** ఉంచాలి మరియు అప్పుడు దానిని వధించాలి (4:24). **యాజకుడు పశురక్తములో కొంచెము తీసి దహనబలిపీఠము కొమ్ములమీద చమిరి, దహనబలిపీఠము అడుగున** మిగిలిన రక్తశేషమంతయు **పోయవలెను** (4:25). (ముందు రెండు సందర్భముల వలె, రక్తము ప్రత్యక్షపు గుడారములోనికి తీసికొని వెళ్లబడదు.) పశువు యొక్క **క్రొవ్వు** భాగములు అప్పుడు **దహనబలిపీఠము** మీద దహించబడాలి (4:26).

అర్పింపబడిన జంతువు యొక్క శేషములను గూర్చి ఏ సూచనలు ఇవ్వబడలేదు. స్పష్టముగా, అభిషిక్తుడైన యాజకుడు మరియు సమాజము కొరకు పాపపరిహారార్థబలి విషయములో చేయబడినట్లుగా, పాళెము వెలుపల కాల్చుటకు బదులుగా, వారి చేత భుజింపబడుటకు యాజకులకు అది ఇవ్వబడినది (6:24-30).

## సాధారణ ప్రజల కొరకు పాపపరిహారార్థబలి: ఒక ఆడు మేకపిల్ల

## (4:27-31)

**27మీ దేశస్థులలో ఎవడైనను పొరబాటున పాపము చేసి చేయరానిపనుల విషయములో యెహోవా ఆజ్ఞలలో దేనినైనను మీరి అపరాధియైనయెడల 28తాను చేసినది పాపమని యొకవేళ తనకు తెలియబడినయెడల, తాను చేసిన పాపము విషయమై నిర్దోషమైన ఆడు మేకపిల్లను అర్పణముగా తీసికొని వచ్చి 29పాప పరిహారార్థ బలి పశువుయొక్క తలమీద తన చెయ్యి ఉంచి, దహనబలి పశువులను వధించు స్థలమున దానిని వధింపవలెను 30యాజకుడు దాని రక్తములో కొంచెము వ్రేలితో తీసి దహనబలిపీఠపు కొమ్ములమీద చమిరి, దాని రక్తశేషమును ఆ పీఠము అడుగున పోయవలెను. 31మరియు సమాధాన బలి పశువుయొక్క క్రొవ్వును తీసినట్లే దీని**

**క్రొవ్వంతటిని తీయవలెను. యెహోవాకు ఇంపైన సువాసనగా యాజకుడు బలిపీఠముమీద దానిని దహింపవలెను. అట్లు యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.**

పాప పరిహారార్థ బలి అవసరమైన చివరి గుంపు "సాధారణ ప్రజలు."

**వచనములు 27, 28.** ఈ ఆజ్ఞ **ఎవడైనను** దేవునిని మీరి పాపముచేసి **అపరాధిగా** మారిన వారిని గూర్చి. "సాధారణ ప్రజలు" అనగా "ఆ దేశము యొక్క ప్రజలు." ఆ వ్యక్తీకరణ పూర్వపు విభాగాలు ఏ ఒక్కటికీ చెందని వారిని - అనగా, "అభిషిక్తుడైన యాజకుడు" లేక ప్రజల యొక్క ఒక "అధికారి" కాని వారు. అతని పాపము తనకు **తెలియబడినయెడల**, అతడు **నిర్దోషమైన ఆడు మేకపిల్లను** తీసికొని వచ్చి, అర్పించాలి.

**వచనములు 29-31.** 4:22లో అతడు అనుసరించవలసిన విధానము "ఒక అధికారి"కి సూచించిన విధముగానే ఉన్నది. అపరాధి పశువు **తలమీద చెయ్యిఉంచి** మరియు అప్పుడు దానిని **వధింపవలెను** (4:29). **యాజకుడు రక్తములో కొంచెము దహనబలి పీఠము కొమ్ముల మీద చమరవలెను**; అతడు శేషమును **దహనబలి పీఠము అడుగున పోయవలెను** (4:30). అప్పుడు అతడు **దాని క్రొవ్వును** బలిపీఠము మీద దహింపవలెను (4:31). మిగిలిన పశువుతో ఏమి చేయాలనే దానిని గూర్చి ఏమియు చెప్పబడలేదు. బహుశ, అది "పరిశుద్ధ స్థలము వద్ద" యాజకుల చేత భుజింపబడు పాప పరిహారార్థ బలి యొక్క భాగము కావచ్చు (6:24-30; 10:17).

ఈ అర్పణ యొక్క ఫలితాలు చెప్పబడినవి. **బలిపీఠము మీద దహింపగా, అది యెహోవాకు ఇంపైన సువాసనగా** ఉత్పత్తి చేసినది. మరియొక మాటలలో, అది దేవునిని సంతోషపరచినది! అందువలన, మేకపిల్లను తెచ్చిన వానికి అర్పణ ఫలితము **ప్రాయశ్చిత్తము**; అతనికి క్షమాపణ కలుగును (4:31).[18]

## సాధారణ ప్రజల కొరకు పాప పరిహారార్థ బలి: ఒక ఆడు గొర్రె

## (4:32-35)

**32ఎవడైనను పాపపరిహారార్థబలిగా అర్పించుటకు గొర్రెను తీసికొని వచ్చినయెడల నిర్దోషమైనదాని తీసికొనివచ్చి 33పాపపరిహారార్థబలియగు ఆ పశువు తలమీద చెయ్యి ఉంచి దహనబలి పశువులను వధించు చోటను పాపపరిహారార్థబలియగు దానిని వధింపవలెను. 34యాజకుడు పాపపరిహారార్థబలియగు పశువురక్తములో కొంచెము తన వ్రేలితో తీసి దహనబలిపీఠపు కొమ్ములమీద చమిరి, ఆ పీఠము అడుగున ఆ రక్తశేషమంతయు పోయవలెను. 35మరియు సమాధానబలి పశువుయొక్క క్రొవ్వును తీసినట్లు దీని క్రొవ్వంతయు తీయవలెను. యాజకుడు యెహోవాకు అర్పించు హోమముల రీతిగా బలిపీఠముమీద వాటిని ధూపము వేయవలెను. అతడు చేసిన పాపము విషయమై యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.**

ఈ "సాధారణ ప్రజల" విభాగమునకు చెందినవారు పాప పరిహారార్థబలికి ఒక

మేకపిల్లకు బదులుగా గొర్రెను ఎంపిక చేసికొనవచ్చు.

**వచనములు 32-35.** ఒక గొర్రెను పాప పరిహారార్థ బలిగా అర్పించు ఆచారము ఒక మేకపిల్లను అర్పించుటకు సూచించిన విధానము వలె ఉంటుంది. ఆ పశువు ఒక నిర్దోషమైన ఆడు గొర్రె అయివుండాలి (4:32). అర్పించువాడు అతని చెయ్యి [దాని] తలమీద ఉంచి దానిని వధించాలి (4:33). యాజకుడు రక్తములో కొంచెము బలిపీఠము కొమ్ములమీద, శేషమును బలిపీఠము అడుగున పోయవలెను (4:34). అప్పుడు అతడు దాని క్రొవ్వును దహింపవలెను, మరియు దానిలో మిగిలినది యాజకులు భుజించవచ్చు. ఒక గొర్రె యొక్క ఈ పాప పరిహారార్థ బలి బలి అర్పించిన వ్యక్తికి ప్రాయశ్చిత్తము చేస్తుంది, దాని ఫలితముతో అతని పాపము క్షమించబడును (4:35).

# అన్వయము

## పాపమును క్షమించని రెండు కారణములు (అధ్యా. 4)

మనము చేయకూడనిది మనము చేసినప్పుడు - ఎప్పుడనగా, ఉదాహరణకు, మనము ట్రాఫిక్ నియమములను ఉల్లంఘిస్తే - మనము సాధారణముగా రెండు కారణములలో ఒకటి ఇస్తాము: "నేను అలా చెయ్యాలని చేయలేదు" లేక "నేను తప్పు మార్గములో వెళ్తున్నట్లు నాకు తెలియదు." నైతిక మతపరమైన విషయాలలో, ప్రజలు వారు ఏదో తప్పు చేశామని తెలిసికొనినప్పుడు తరచుగా ఆ విధమైన కారణములను చెప్తారు: "నేను అలా చేయాలని కాదు" లేక "నేను చేస్తున్నది తప్పు అని నాకు తెలియదు." దేవుడు అలాంటి సాకులు అంగీకరిస్తాడా?

లేవీయకాండము 4:1-5:13 ఆ ప్రశ్నకు సమాధానమిచ్చుటకు సహాయపడవచ్చు. "ఉద్దేశపూర్వకము కాని పాపములు" అజ్ఞానములో ("నేను తప్పు చేస్తున్నట్లు నాకు తెలియదు") లేక అనుకోకుండా ("తప్పు చేయాలని చేయలేదు") చేసిన పాపములు (4:13, 23, 28 చూడుము.) అలాంటి ఒక పాపము ధర్మశాస్త్రము క్రింద జీవించు ఒకనికి "తెలియబడినయెడల," యెహోవా అతడు ఒక పాప పరిహారార్థ బలి అర్పించాలని చెప్పాడు.

అలక్ష్యముగా చేసిన పాపముల వలె కాకుండ, అజాగ్రత్తగా చేసిన పాపములను గూర్చి శుభవార్త ఏమిటంటే, వాటి కొరకు పాప పరిహారార్థ బలులు చేయవచ్చు. ఒకవేళ అవసరమైనంత అర్పణలు అర్పిస్తే, పాపములు క్షమించబడగలవు. అయితే, చెడ్డవార్త ఏమిటంటే ఇవి ఇంకను పాపములే మరియు క్షమించబడవలసినవి! ఒక ఇశ్రాయేలీయుడు, "యెహోవా, నేను పొరపాటు చేయాలని చేయలేదు; నేను చేసినది తప్పని కూడ నాకు ఆ సమయములో తెలియదు. నేను ఎందుకు ఖండించబడాలి? క్షమించబడుటకు నేను ఎందుకు ఒక అర్పణ చేయాలి?" అని ఫిర్యాదు చేయవచ్చు. యెహోవా అతని వాదనతో ఆకట్టుకొనడు. మనుష్యునికి ఆయన వర్తమానము "నీవు పాపము చేయాలని అనుకొనకపోవచ్చు, లేక ఆ సమయములో నీవు పాపము చేయుచున్నట్లు నీకు తెలియక పోవచ్చు. అయినప్పటికీ, నీవు పాపము చేసావు. ఇప్పుడు నీవు క్షమించబడుటకు ఒక అర్పణ చేయాలి."

ఈరోజు, మనము దేవుడు మన పాపములను అదే విధముగా చూడాలని ఆశించాలి. ఒకవేళ మనము పాపము చేయుటకు ఉద్దేశించక పోయిన కూడ, మరియు ఆ సమయమునకు మనము పాపము చేయుచున్నట్లు మనకు తెలియక పోయిన, మనము పొరపాటు చేసినప్పుడు దేవుని యొక్క ఆజ్ఞలను ఉల్లంఘించి, మనము పాపము చేశాము. అప్పుడు, ఒక ఇశ్రాయేలీయుని వలె ఖచ్చితముగా ఒక పాప పరిహారార్థ బలి చేయాలి, మన యొక్క పాపముల నుండి మనము క్షమించబడుటకు - మనము మారుమనస్సు పొంది మన "పాప పరిహారార్థ బలి" అయిన - యేసు క్రీస్తు వైపునకు తిరగాలి. అజ్ఞానముగా లేక అజాగ్రత్తగా చేసిన పాపములకు కూడ, క్షమాపణకు ఆయన ఒకటే మార్గము (1 యోహాను 1:6-2:2).

## పాప పరిహారార్థ బలి: "యెహోవా, నన్ను నిజముగా క్షమించుము" (4:1-5:13)

ఇప్పటి వరకు చేసిన బలులలో చాలా ప్రాముఖ్యమైనదిగా దేనిని పరిగణించాలి అనే దానికి వచ్చేసరికి లేవీయకాండము యాజకులు ఆరాధికుల కొరకు ప్రముఖ సూచనలు కలిగియున్నది - అది పాప పరిహారార్థ బలి. ఈ బలి ఇశ్రాయేలీయులందరికి, అలాగే యాజకులందరికి అత్యవసరమైన బలులలో ఇది ఒకటి అనే భావనలో ప్రాముఖ్యము.

*బలుల యొక్క ప్రత్యేకత.* పాప పరిహారార్థ బలికి మరియు ఇతర బలులకు మధ్య గల కొన్ని వ్యత్యాసములు ఏమిటి?

మొదట, బలి నిర్దోషమైనదిగా ఉండాలి. ప్రతి బలితో, అర్పించవలసిన బాధితుని యొక్క నాణ్యతతో దేవుడు వ్యవహరిస్తాడు. ప్రతి ఇశ్రాయేలీయునిలో అతని ఆర్థిక వ్యత్యాస భత్యము క్రింద కూడ, ఆయనకు శ్రేష్ఠమైనది ఇవ్వబడవలెననునది దేవుని యొక్క లక్షణము మరియు ఆదేశించు గుణము. అయితే, పాప పరిహారార్థ బలిలో, బలి యొక్క ఆలోచన నిర్దోషముగా ఉండవలెననునది మరింత గొప్ప ప్రాముఖ్యత ఇవ్వబడినది. దహనబలి, భోజన బలి, సమాధాన బలి అనునవి ప్రధానముగా అంగీకారము కొరకు. నమ్మకమైన ఇశ్రాయేలీయుడు క్రీస్తుతో సంబంధములో ఉండుట యొక్క తృప్తిని వ్యక్తీకరించుచున్నాడు. అతని బలులు తియ్యని, సువాసనగా దేవునికి తృప్తికరముగా ప్రదర్శించ బడతాయి. పాప పరిహారార్థ బలి మరియు అపరాధపరిహారార్థ బలిలో, ఆరాధికుడు పాపము యొక్క దోషిగా నిలబడతాడు.[19] ఆ బలి నిరంతర సహవాసము కొరకు కాదు; అది పాపము చేత తెగిపోయిన ఒక సంబంధమును సమకూర్చుటకు. ఆయన దివ్యదృష్టి ద్వారా ఇది ఆయన సంపూర్ణ కుమారుడైన రకముగా పనిచేసి ఎవరైతే లోకము యొక్క పాపముల కొరకు తరువాత మరణించునో ఆ యొక్క, ఒక పరిశుద్ధ దేవుని యెదుట సాధ్యమైనంత సంపూర్ణ అర్పణగా ఉండవలసిన అవసరమున్నది.

రెండవది, బలి పాళెము వెలుపల దహించబడాలి. ఇతర బలులు అన్నియు ప్రత్యక్షపు గుడారము ఆవరణములో పరిశుద్ధ స్థలము యొక్క ద్వారము నొద్దనున్న బలిపీఠముపై అర్పించబడతాయి. క్రొవ్వు తొలగించబడగా, పరిపూర్ణ దహనబలి వలె, ఈ కోడెదూడ శరీరము పాళెము వెలుపలికి తీసికొనిపోబడి ఒక ప్రత్యేక అగ్నిలో కాల్చబడినట్లు కాకుండ, అది అన్ని బలులలోను అవసరము. క్రీస్తు యొక్క బలికి ఈ

ఆలోచన అన్వయము హెబ్రీయులకు 13:11, 12లో కనబడుతుంది:

> పేటిరక్తము పాపపరిహారార్థముగ పరిశుద్ధస్థలములోనికి ప్రధానయాజకునిచేత తేబడునో, ఆ జంతువుల కళేబరములు శిబిరమునకు వెలుపట దహింపబడును. కావున యేసు కూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట శ్రమపొందెను.

యేసు యెరూషలేము గోడల వెలుపల గొల్గొతాపై పాపపరిహారార్థబలిని దృష్టాంతముగా పరిపూర్ణము చేశాడు.

మూడవది, అర్పణకు అనేక స్థలములలో రక్తము ప్రోక్షించుట అవసరము. ఇంపైన-సువాసనగల బలులలో, పశువును వధించుట అవసరమైనప్పుడు, యాజకునికి మరియు ఆరాధికునికి యొక్క ఇతర పనులకు రక్తము ద్వితీము. పాప పరిహారార్థ బలిలో, రక్తము కేవలం సాధారణ స్థలముల వద్ద మాత్రమే కాకుండ, దహనబలిపీఠము చుట్టు, అలాగే బలిపీఠము కొమ్ముల మీద, ఒక అత్యంత ప్రస్ఫుటమైన పరిశుద్ధ భాగము మీద ప్రోక్షించబడుతుంది. సమాజమంతటి పాపముల కొరకు చేయు బలుల విషయములో, ఆ స్థలములలోనే రక్తము చమరడం కాదుగాని, యాజకుడు అతి పరిశుద్ధ స్థలము దగ్గర, పరిశుద్ధ స్థలములోనికి కూడ రక్తము తీసికొనివచ్చి, అడ్డతెర ముందునున్న ధూపవేదిక మీద కొమ్ములకు ప్రోక్షించాడు. ప్రాయశ్చిత్త దినమున గొప్ప పాప పరిహారారార్థబలిలో, ప్రధాన యాజకుడు తనకొరకు మరియు అప్పుడు మరల ప్రజల యొక్క పాపముల కొరకు రక్తముతో అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించాలి. ఈ రక్తము కరుణాపీఠము మీద ప్రోక్షించబడాలి. ఆ ప్రతీక స్పష్టము: ప్రజల యొక్క పరిశుద్ధత వద్దకు వచ్చినప్పుడు, దేవుని యొక్క సన్నిధికి రక్తము దగ్గరగ మరింత దగ్గరగ తీసికొనిరాబడాలి. అందువలన ఇది పాపము గూర్చి దేవుని యొక్క చిత్రమును మనకు ప్రదర్శిస్తుంది: దాని పరిమాణము ఒక దేశము యొక్క పాపముల బిందువుకు చేరుకొనినప్పుడు, క్షమాపణ పొందుటకు ఆ దేశము దేవునికి మరింత దగ్గరగ చేరాలి.[20]

నాలుగవది, పాపి యొద్దకు వచ్చేసరికి ఏ మినహాయింపులు చేయబడలేదు. లేవీయకాండము 4లో నున్న వివరణ పెద్దది, గాని అది సరియైన కారణము కొరకు. ఒకవేళ అది ఒక ప్రవక్తయైన, యాజకుడైన, లేక రాజైన, దేవుడు నియమము ఇచ్చాడు; గాని ఒకని యొక్క పాపపరిహారార్థబలి యొక్క అవసరతకు ఆయన మినహాయింపు చేయలేదు. సాధారణ ఇశ్రాయేలీయుల కన్నా యాజకుని కొరకు నియమము భిన్నము, ఏలయనగా అతడు దేవుని యొక్క పనిలో ఒక ప్రత్యేక స్థానములో ఉంచబడియున్నాడు. అయినప్పటికీ, అతడు, ఇతరులందరి వలె, అతడు చేసిన పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చేయాలి. ఇశ్రాయేలు ఒక యాజకత్వ దేశముగా దేవుని చేత పరిగణించబడినది, మరియు ఆ యాజకుడు ఆ దేశమును పరిశుద్ధ స్థలములో ప్రదర్శిస్తాడు. యాజకుడు పాపము చేసినప్పుడు, అది అతడు ఇశ్రాయేలును దేవునికి నివేదించు పరిశుద్ధ స్థలమును అపవిత్రము చేస్తుంది. ఆ దేశము ఏమి చేయవలెనో, అలాగే ఆ యాజకుడు కూడ చేయాలి. మొదటిగా యాజకుని కొరకు ప్రాయశ్చిత్తము జరగాలి; అప్పుడు అతడు దేవునికి మరియు ప్రజలకు ఒక మధ్యవర్తి వలె సరియైన విధముగ నివేదిస్తాడు. ప్రజల యొక్క అధికారులు లేక న్యాయాధిపతుల

వంటి, పాలకులు, ధర్మశాస్త్రమునకు అతీతం కాదు (4:22).

*పాపపరిహారార్థబలి మరియు రక్షకుడు.* పాప పరిహారార్థబలిలో చూసినట్లుగా క్రీస్తు యొక్క రక్తములు మరియు దృష్టాంతముల యొక్క కొన్ని అన్వయములు మనము ముందుగా అధ్యయనం చేశాము. అయితే, మనము ఈ బలిని మరింత సంపూర్ణముగా అభినందించుటకు క్రొత్త నిబంధనలో నుండి కొన్ని నియమములను మనము అన్వయించ వలసిన అవసరమున్నది.

మొదటిగా, క్రీస్తు ఒక సంపూర్ణమైన మరియు పరిపూర్ణమైన అర్పణ ఇచ్చాడు (హెబ్రీ. 9:11-14). పాపపరిహారార్థబలి ఒక పునరావృతమగు బలి. ఆరంభ పాపపరిహారార్థబలి తరువాత ఒక క్లుప్త ఉపశమనం ఉంటుంది అనే భావనలో అది తాత్కాలిక ప్రక్షాళన ఇచ్చినది, ఆరాధించువాడు శరీరములో లేక ఆత్మలో తరువాతసారి అపవిత్రమైన వెంటనే మరియొక బలి అవసరమైయున్నది. ఆరాధించువాడు అతని స్వంత మానవత్వము బట్టి మరియు దేవుని కన్నులలో చూడబడినట్లుగ సరిపడని అర్పణ వలన, అతడు ఎన్నటికీ శాశ్వతమైన నిర్మాల భావన కలిగియుండడు. అయితే, క్రీస్తులో, దేవుని యొక్క సన్నిధికి, పరలోకము యొక్క అతి పరిశుద్ధ స్థలములోనికి, అందరి కొరకు ఒకేసారి ప్రవేశించి, పవిత్రతను కోరుకొను వ్యక్తికి అవసరమైన పవిత్రతను సంపాదించుటకు సంపూర్ణ త్యాగము (నిర్దోషమైనది). ఈ ఉద్ఘాటన, ఒక రచయిత దానిని, "అర్పించువాని యొక్క గుణము లేక స్థితి, కాదు గాని అర్పణ యొక్క విలువపై" అభినందనకు అని వ్యక్తీకరించాడు.[21] పాత నిబంధనలో నున్న యూదుని కన్నా క్రొత్త నిబంధన క్రైస్తవుడు గొప్ప అనేది ఒక ప్రశ్న కాదు, గాని క్రీస్తు యొక్క రక్తము దూడలు మేకల రక్తము కన్నా గొప్పది అనేది. ఇది మానవత్వమను దృష్టికోణములోనికి మనలను ఉంచుటకు సహాయపడుతుంది. మనమందరము పాపములో ఉన్నాము (రోమా. 3:23); మనము ఇతరులకన్న గొప్పవారము కాదు. సాధారణముగా మాట్లాడితే, కేవలం మానవుల యొక్క రెండు విభాగాలు మాత్రమే ఉన్నాయి: రక్షించబడిన పాపులు అరియు నశించిపోవు పాపులు.[22] క్రొత్త నిబంధన క్రింద జీవించుట మనము అభినందించ వచ్చు, గాని సిలువ యొక్క రెండు ప్రక్కల మీద దేవుని యొక్క క్రియలు అభినందించబడాలి ఆయన పాపము కొరకు ఒక నియమము చేశాడు.

రెండవ నియమము పాపమును దేవుడు చూచినట్లుగా చూడబడాలి. మారుచున్న పదజాలం యొక్క మన కాలములో, దేవుడు దానిని చూచుదాని కన్నా తక్కువ పాపము మనము చేసియున్నాము. మన ప్రార్థనలలో "లోపాలు" మరియు "పొరపాట్లు" అనే పదాలు తరచుగా వినబడతాయి. ఇవి మనపై యుండవలసిన "పాపము" అనే పదము యొక్క ప్రభావమును తగ్గించినది. పాపము విచారించబడినది గాని దేవుడు పాపము ఆత్మను బెదిరించునట్లుగా పరిగణించునని జ్ఞాపకముంచుకొనుట అవసరమని మనము తెలిసికోవాలి.

పశువుల బలిని ఆపివేసి ఆయన కుమారుడైన, యేసు క్రీస్తు రక్తమును తీసికొనివచ్చుటకు దేవునికి ఎందుకు అవసరము? మనము కేవలం ఇశ్రాయేలు యొక్క పాపములను మాత్రమే పరిగణించకూడదు గాని, అలాగే ప్రాయశ్చిత్తము అవసరమైన ఆయన నిబంధనకు వెలుపల నున్నవారి యొక్క పాపములను కూడ పరిగణించాలి (ఎఫెసీ. 2:10, 11). కేవలము యేసు యొక్క ఈ గొప్ప అర్పణ ద్వారానే

లోకము యొక్క పాపముల కొరకు ఒక సరిపోయే బలి చేయబడుతుంది. ఉపేక్షించడం మరియు చేర్చుకొనడం రెండింటి క్రియల ద్వారా, పాపము కొరకు నిజమైన నేరము అపవిత్రపరచబడుతుంది. అందువలన, పాపము యొక్క విషయము పాపి మరియు దేవుని మధ్య పరిష్కరించబడవలసిన అవసరమున్నది. ఈ దైవిక నియమము మన సమాజమును బహుశ సంఘమును కూడ దెబ్బతీసిన మానసిక విధానాలకు తీవ్ర విరోధముగ నిలస్తుంది. బహిరంగ ప్రవర్తన యొక్క అపరాధము నిజమైనది. “మంచిగ-అనుపించు” ప్రసంగాలు కలిగియుండటం సమాధానము కాదు. సరియైన బోధ దేవుని ముందు వ్యక్తిగత బాధ్యత యొక్క నియమమునకు తిరగవలసిన అవసరమున్నది. ప్రజలు వారి జీవితములలో నున్న పాపములను ఆ పాపము యొక్క జవాబు అన్వయించకముందే ఒప్పుకోవాలి.

*ముగింపు.* ఈ మానవత్వ, నాస్తికత్వ, మరియు అనైతిక కాలములలో యేసు మన సమస్యలకు ఏకైక సమాధానముగా నుంటాడు. రక్షణ సువార్తను పంపు విధిని సంఘము కలిగియున్నది. ప్రజల యొక్క అవసరతలను చేరుకొను విశాల మార్గములను మనము సృష్టించి వారిని క్రీస్తు నొద్దకు చేర్చాలి. ప్రజలు వారి సమస్యల యొక్క సమాధానాల కొరకు చూస్తున్నారు. అనేకమంది చివరికి మతము మరియు సంఘము వైపు చూస్తారు. నిత్య జీవమునకు వారిని నడిపించు సమాధానాలను వారికిచ్చుటకు మనము సిద్ధముగా ఉన్నామా? Max Tarbet

---

సూచనలు

[1]“పాపపరిహారార్థబలి” పై అనువాదమును పెద్ద సంస్కరణలలో చాలావరకు అంగీకరిస్తాయి (KJV; ASV; NKJV; NIV; NRSV; NAB; NJPSV; ESV). NJB “పాపము కొరకు బలి” అని కలిగియున్నది. *చట్టాత్* అనే హెబ్రీ పదము అర్థము “పాప పరిహారార్థ బలి” (135 సార్లు) . . . తెలియకుండ, అనుకోకుండ మరియు బహుశ ఆ సమయానికి తెలియకుండ చేసిన ఒక ప్రత్యేక “పాపము”నకు ఇది ఒక అర్పణ (లేవీ. 4:2; 5:15)” (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 232). *చట్టాత్* అనే పదము సులువుగా “పాపము” అని కూడ అర్థము. [2]REB “శుద్ధీకరణ-అర్పణ” అని కలిగియున్నది (CEB చూడుము). [3]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 96-97. [4]John H. Hayes, “Leviticus,” in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper & Row, 1988), 160. [5]3 అధ్యాయము వ్యాఖ్యలపై సూచించినట్లుగ, “సమాధాన బలి” యొక్క ప్రాథమిక ఉద్దేశముబహుశ క్షమాపణ పొందుటకు కాదుగాని, ఆ బలికి సంబంధించిన క్రియలు క్షమాపణ అనేది ఆ అర్పణ యొక్క ఊహించిన ఫలితమని సూచిస్తుంది. [6]1 అధ్యాయముపై వ్యాఖ్యలు గుర్తించినట్లుగ, దహన బలిలో వివరణ దేవునికి అర్పించువాని యొక్క పూర్ణ నిబద్ధతపై ఉంటుంది. అయితే, వాక్యము అది ప్రాయశ్చిత్తము ఫలితముగా అని చెప్తుంది. [7]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 9. [8]Gane, 98. [9]Vine, Unger, and White, 232. [10]R. Laird Harris, “Leviticus,” in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 547-48.

[11]బహుశ మోషే ధర్మశాస్త్ర వాస్తవముపై ఆధారపడి ఏ బలిఅర్పించు వాని పాపములు అలక్ష్యముగా చేయబడలేదు, హెబ్రీయుల రచయిత అదే విధముగా పాపము చేయు క్రైస్తవులు వారి ఆత్మలను కోల్పోయే ప్రమాదములో నుండి మరియు "జీవము గలిగిన దేవుని చేతుల లోనికి" పడుచున్నారు (హెబ్రీ. 10:26-31). మారుమనస్సునకు వచ్చిన ఎవరినైన దేవుడు క్షమిస్తాడు. అయితే, ఇష్టపూర్వకముగా పాపములో నున్న వ్యక్తికి ఏ అర్పణ లేదు. "ఉద్దేశపూర్వకము గాని" "అలక్ష్య" పాపముల యొక్క ఒక చర్చ Coy D. Roper, *Numbers*, Truth for Today Commentary లో చేర్చబడినది (Searcy, Ark.: Resource Publications, 2012), 218-23. అలాగే, ప్రధాన నేరములు - (వ్యభిచారం మరియు హత్య వంటివి) కొరకు పాపపరిహారార్థబలి ప్రభావం చూపదని గమనించాలి అవి మరణము చేత శిక్షించబడతాయి. [12]See Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson (Boston: Brill, 2001), 1:305. [13]ఇక్కడ చెప్పబడిన విధానము మరియు దహనబలికి అవసరమైనదాని మధ్య స్పష్టమైన వ్యత్యాసము రెండవ దానిలో అర్పణ తెచ్చు వ్యక్తి ఒక "కుంటివాడు" అందువలన తనకొరకు తాను రక్తము ప్రోక్షించుకొనలేడు లేక ఆ పశువు యొక్క భాగములు బలిపీఠము మీద ఉంచలేడు. "అభిషిక్తుడైన యాజకుని" యొక్క విషయములో, యాజకుడు అర్పించువానిగా (పాపి) మరియు యాజకునిగా రెండు విధములుగ పనిచేస్తాడు. ఒక యాజకునిగా, అతడు రక్తము చమరుటకు లేక పశువు యొక్క భాగములను బలిపీఠము మీద నుంచుటకు దేవుని చేత అధికారమివ్వబడినవాడు. [14]Allen P. Ross, "పశువుతో గుర్తించు ఈ క్రియ [అతని చేతిని పశువు యొక్క తలమీద ఉంచుట చేత] అపరాధమును గుర్తించి అది వారి పక్షముపై జీవితము బలవర్ధకము చేస్తుంది" అని వ్రాశాడు. వారి చేతుల వద్ద వధింపబడు పశువు పాపమునకు పరిహారము మరణము అనే ప్రాథమిక సత్యము వారికి జ్ఞాపకం చేయబడుతుంది. వారి స్థానములో ఒక పశువు యొక్క వధింపు దేవుని కృప చేత వారు జీవించియున్నారని తెలిసికొనేలా చేస్తుంది. (Allen P. Ross, *Holiness to the Lord: A Guide to the Exposition of the Book of Leviticus* [Grand Rapids, Mich.: Baker Academic, 2002], 131). [15]మరియొక చిత్రము "ఈ కాల్చుట . . . ఒక ఆచారం కాదు గాని పశువు యొక్క శేషములు సరియైన విధముగా పారవేయుట ఎందుకంటె అది అతి పరిశుద్ధము మరియు అపవిత్రపరచబడకూడదు. ఈ క్రమబద్ధత పాళెము వెలుపల అర్పణల నుండి . . . క్రొవ్వు కలిగిన బూడిదె పారవేయుట కొరకు ఒక [పరిశుద్ధ] స్థలము ఉన్నదని సూచిస్తుంది (cf. 1:16)" (John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 [Dallas: Word Books, 1992], 61). దానికి తోడు, వ్యాఖ్యాతలు పాళెము వెలుపల పశువు యొక్క శేషము కాల్చుట "ద్వారము వెలుపల . . . పాళెము బయట" యేసు యొక్క శ్రమను మరణమును ముందుగా తెలుపుతుంది (హెబ్రీ. 13:10-13). [16]Jacob Milgrom, Isaac Abravanel నడిపింపును అనుసరించి (ఒక మధ్యయుగ యూదు పండితుడు), ప్రధాన యాజకుని పాపము కొరకు మరియు సమాజము యొక్క పాపము కొరకు అర్పణ "ఒక ఏకైక విషయము కలిగియుంటుంది" అని సూచించాడు. ప్రధాన యాజకుడు దేవుని ధర్మశాస్త్రమును మీరి పాపము చేశాడు; గాని అతడు సమాజము కూడ పాపము చేయుటకు కారణమయ్యాడు. అప్పుడు ప్రధాన యాజకునికి మరియు సమాజమునకు ప్రాయశ్చిత్తము చేయవలసిన అవసరమున్నది. (Jacob Milgrom, *Leviticus 1-16*, The Anchor Bible [New York: Doubleday, 1991], 241.) Reflecting on Milgrom's view, Clyde M. Woods and Justin M. Rogers, "ఈ ప్రతిపాదన ఇశ్రాయేలీయులందరు ఒకేసారి ఎలా పాపము చేయగలిగారు అనేది ఖచ్చితముగ వర్ణిస్తుంది అని చెప్పారు. దానికి తోడు, వారి దృష్టి నుండి సమాజము యొక్క పాపము ఎలా దాయబడుతుందో ఇది వివరిస్తుంది" (Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 2006], 55, n. 63). [17]"ఒక గిరిజన *అధికారి* కొరకు సూచించబడిన పాపపరిహారార్థబలి ఒక మగ మేక, ఒక కోడెదూడ పిల్ల కన్న తక్కువ విలువైనది (వచ. 3, 14)

గాని ఒక ఆడ మేక లేక గొర్రె కన్నా చాలా విలువైనది (వచ. 28, 32 . . .)" (Woods and Rogers, 56). [18]4:31లో "మరియు అతడు క్షమించబడును" నకు బదులుగా, "అందువలన అతడు క్షమించబడవచ్చును" అనే వాక్యముగ తర్జుమా చేయవచ్చు (see CEV). [19]Andrew Jukes, *The Law of the Offerings* (Grand Rapids, Mich.: Kregel Publications, n.d.), 142. [20]S. H. Kellogg, *The Book of Leviticus*, 3rd ed. (n.p.: A. C. Armstrong and Son, 1899; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978), 137-38.

[21]C. H. Mackintosh, *Genesis to Deuteronomy: Notes on the Pentateuch* (Neptune, N.J.: Loizeaux Brothers, 1972), 324. [22]ఈ విభాగాలను నుండి మినహాయించబడినవి ఎవరైతే యవ్వనులు మరియు మానసిక వికలాంగులు కలిపి, ఒక బాధ్యతాయుతమైన స్థానమునకు చేరనివారు.